# ‘రచన’ రజతోత్సవ సంవత్సరం ప్రారంభం సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత ‘రచన’ సంచికలు చూసి నొచ్చుకుని, ‘ఎందుకండీ ఇలా పడేశారు?’ అనడిగేరు.

‘సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను’ అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

‘వాటి ఖరీదు అంత కాదండీ’ అంటే, ‘పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!’ అని రిటార్ట్ ఇచ్చేరు.

‘అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన ‘బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు’ అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను’ అని అనడంతో, ఆయన, ‘భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!’ అన్నారు.

‘స్వచ్ఛ భారత్’, ‘స్వచ్ఛ హైదరాబాద్’ సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత ‘రచన’ సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 10 సాదా సంచికలూ + 2 ప్రత్యేక సంచికలూ రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2016 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ ‘రచన’ చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి ‘రచన’ తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని ‘వేలు’ పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన వారంలోగా 10 + 2 సంచికలు రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"**
payable at "Hyderabad" and sent to :
1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

రచన ఇంటింటిపత్రిక

సంపుటి : 15
సంచిక : 9
డిసెంబరు : 2015

283

పేజీలు : 100
వెల :
` 30/-

ముఖచిత్రం :: పరిహృత :: చిత్రకారుడు : బాపు (ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక : 7-11-1962)



చిరునామా : 1-9-286/2/ P ; “యడ్లపాటివారి ఇల్లు” ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*



**సంపాదకీయం..... 5**

## 'బాపు స్మరణీయం'

పేజీలు : 83 - 99

## సీరియల్ రచనలు

అనూహ్య పెళ్ళి
– సలీం 11

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత –
కరుణాకర్ రేఖాచిత్రం 7

పజిలింగ్ పజిల్ – 283
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం
– వసుంధర 59

## కథలు

కథాపీఠం కథ ...
అనుపమ అనురాగ స్రవంతి
– పాండ్రంకి సుబ్రమణి 29

కథాపీఠం కథ ...
ప్రేమకు పరీక్షా?
– కర్లపాలెం హనుమంతరావు 37

శ్లాప్ – వసుంధర 44

ఎర్రచందనం – పుట్టగుంట గోపీకృష్ణ 52

కుటుంబ భారతం – వడ్లమాని మణి 66

దృశ్యం – వేదుల సుభద్ర 76

ఆనాటి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథ • [illegible] బొమ్మతో...

పరిహృత – పాంచాలి 84

షాక్
– ఎ.వి.సుబ్రహ్మణ్యం 91


వచ్చే సంచికలో కథకులు ..........

**చాగా శివకోటి : కుంతి : కె.జి. వేణు : రాజ్‌కుమార్ నీలం తదితరులు**


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**
**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500
✪ ✪ ✪
*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

బాపుగారు మన మధ్య లేకుండానే వారి పుట్టినరోజు(డిసెంబరు, 15)ని గుర్తుచేసుకోవడం ఇది రెండోసారి!

✪ ✪ ✪

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత 'రచన' సంచికలు చూసి నొచ్చుకుని, 'ఎందుకండీ ఇలా పడేశారు?' అనడిగేరు.

'సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను' అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

'వాటి ఖరీదు అంత కాదండీ' అంటే, 'పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!' అని రిటార్ట్ ఇచ్చేరు.

'అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన 'బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు' అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను' అని అనడంతో, ఆయన, 'భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!' అన్నారు.

'స్వచ్ఛ భారత్', 'స్వచ్ఛ హైదరాబాద్' సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత 'రచన' సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ సంచికలో మూడో పేజీలో ఇచ్చిన ప్రకటన!

✪ ✪ ✪

1952 నుండి 1968 మధ్య కాలంలో బాపు బొమ్మలతో వచ్చిన కథలతో ఒక సంకలనం తేవాలన్న 2011 నాటి ఆలోచనకు బాపుగారు ఆమోదం తెలియజేయడమే కాదు – రెండు ముఖచిత్రాలతో పాటు ఇంకా చాలా బొమ్మలు వేసి పెట్టారు 2012 మార్చిలో. ఆ ప్రయత్నం 80% పూర్తయినా, అప్పుడు నా కెదురైన కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల, ఆలస్యం అనివార్యమైంది.

బాపుగారికి రెండు ముఖచిత్రాలు వేయాలని ఎందుకనిపించిందో తెలీదుగానీ ఎంపికైన కథలు ఒక పుస్తకానికి చాలా ఎక్కువైపోయేయి. ఆ కారణంగా రెండు పుస్తకాలు వేయాల్సి వస్తోంది.

బాపుగారికి చాలా ఇష్టమైన మరో రచన 'హరివంశం'. నాలుగున్నరేళ్లపాటు 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'లో సులభశైలిలో ప్రచురింపబడిన హరీత శివశర్మగారి 'హరివంశం' కూడా ప్రచురించాలనే సంకల్పానికి బాపుగారు వెన్నుతట్టడమే కాకుండా మొదటి సంచిక చిత్రాన్నే ముఖచిత్రంగా వేద్దామని అనడం జరిగింది.

ఈ మూడు పుస్తకాలను త్వరలో తీసుకురావాలన్నది మా సంకల్పం! ఇందుకు రచనాభిమానుల సహాయసహకారాలు దండిగా లభిస్తాయనే ఆశాభావంతో ఉన్నాము!

**283**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

## "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వాతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

**- Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

**283 (డిసెంబరు, 2015) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!**

**విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.**

**ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...**

– సంపాదకుడు

# కిరణ్‌ప్రభ చిటూరు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)



శ్రీధర్

రేఖాచిత్రం

## ఏకాకినై...

నదీ సైకత సీమల్లో
మనం కట్టిన పిచ్చుక గూళ్ళు కూలిపోయాయి,
మన పాదాలను ముద్దిడిన కెరటాలు
అనంతగర్భంలో లీనమైపోయాయి,
మనపై వర్షించిన వెన్నెల చినుకులు
చీకటి పొదల్లో చిక్కుపడి చెదిరిపోయాయి,
మన రాగాల పరాగాలనద్దుకున్న గాలి తెరలు
తప్త శిలలను తాకి స్తబ్దమైపోయాయి,
నేస్తం...
ప్రకృతి ప్రతి అణువులో అదృశ్యంగా నీవు,
ప్రకృతి ఒడిలో ఏకాకిగా నేను...!!

(జనవరి 1986)

# ప్రేమకు పరీక్షా?

కథాపీఠం

**షట్కర్మల్లో శయనేషు రంభాని తప్పిస్తే - ఆడది మగాడికి అపురూపమైన తల్లి కాగలదు, చెల్లి కాగలదు!**
**- వసుంధర**

అప్పుడే తెలతెలవారుతున్నది.

ఆటో ఓ గుడి ముందు ఆగింది.

'ఇదేనా రామాలయం?' అనడిగాను ఆటోవాడిని, బాడుగ ఇస్తూ.

ఇంటిముందుండాల్సిన పెంకుటింటి కోసం పరికించి చూసాను.

సగం కూలిన మట్టిగోడల ప్రహరీ.

లోపల దుబ్బులా పెరిగిన పిచ్చి చెట్లు.

కుంగిపోయిన వసారా.

అవధాని చెప్పిన ఇల్లిదే!

ఇంటి నెంబరు ఇంకోసారి సరిచూసుకుని తలుపు తట్టాను. రెండోసారికి సగం తెరుచుకుంది తలుపు.

తలుపు వెనకాల ఆమే!

ఫొటోలో చూసిన సావిత్రి!

'కృష్ణమూర్తి' అన్నాను నన్ను నేను పరిచయం చేసుకుంటూ.

'రండి!' అంది తను కొద్దిగా పక్కకు తప్పుకుని.

చెప్పులు ఓ వారగా విడిచి లోపలికి వచ్చాను.

ఆమె చూపించిన సోఫాలో కూర్చున్నాను.

చాలా పాతకాలంనాటి సోఫా అది.

తను లోపలికి వెళ్ళింది.

అటువైపునుంచి ఏవో చిన్నగా మాటలు.

హాలుని పరికించి చూసాను.

పెచ్చులూడిపోయిన గోడలు. వెల్ల వేయించి చాలా కాలమైంది. ఒకరకమైన పాతవాసన ఇల్లంతా. గోడల మీద రకరకాల ఫొటోలు. కొన్ని దేవుళ్ళవి. బూజు కూడా దులుపుతున్నట్లు లేదు. ఒక మూల మాత్రం ఏదో ఫ్యామిలీ ఫొటో. కుర్చీలో ఉన్న పెద్దావిడకు వెనకున్న ఇద్దరిలో ఒకరు ఈ సావిత్రిలాగే ఉంది. కింద ఇద్దరు పిల్లలు కూర్చొనున్నారు.

'మొహం కడుక్కుంటారా? కాఫీ ఇవ్వనా?' అన్న ప్రశ్నలకు ఈ లోకంలోకొచ్చి పడ్డాను.

'మొహం కడుక్కుంటాను ముందు' అంటూ వెంటతెచ్చుకున్న బ్రీఫ్ కేసులోనుంచి బ్రష్షు, పేస్టు, షేవింగ్ సెట్టూ బైటికి తీసాను.

వెనకవైపు ఆమె చూపించిన రేకుల బాత్‌రూంలోకి దూరాను.

షేవింగు చేసుకుంటున్నానన్నమాటేకానీ... మనసు మనసులో లేదు. అంతర్మథన.

'నేను చేస్తున్న పని సరైందేనా? నిజానికి ఈపాటికి నేను ఎప్పటిలాగా హైదరాబాదులో ... ఇందిరాపార్కు వినాయకుడి గుడిలో ఉండాలి. శారదకు ఆ గుడంటే చాలా ఇష్టం. ఏటా పెళ్ళిరోజు ఉదయాన్నే తనతో కలసి ఆమె చేసే మొదటి పని ఆ వినాయకుడి గుళ్ళో అర్చన చేయించడం. మధ్యాహ్నం తన కిష్టమైన వంటకాలతో సుష్టుగా విందు. సాయంత్రం ఏదైనా అనాథ శరణాలయానికి వెళ్ళి పిల్లలతో సరదాగా గడపడం. కేక్ కటింగు రాత్రి తొమ్మిదీ ఇరవైకి. నాలుగేళ్ళ క్రిందట జరిగిన మా పెళ్ళికి అప్పటి

**కర్లపాలెం హనుమంతరావు**

ముహూర్తం అది. తను కేండిల్ ఊదేస్తే, నేను కేక్ కట్ చేసి ఒక ముక్క ముందుగా తనకు తినిపించాలి. అసలైన వెడ్డింగ్యానివర్సరీ సెలబ్రేషన్సు మొదలయ్యేది అప్పట్నుంచే! రాత్రంతా ఆ సంబరాలు సాగుతూనే ఉండేవి.

రెండేళ్ళ కిందట బస్సు యాక్సిడెంటులో తను పోయే ముందుదాకా క్రమం తప్పకుండా సాగిన కార్యక్రమం అది.

తండ్రి ఆరోగ్యం బాగోలేదని ఉయ్యూరు వెళ్ళిన శారద పెళ్ళిరోజు నాతో గడిపి తీరాలన్న పంతంతో తుపాన్ను కూడా లెక్కచేయకుండా ప్రైవేట్ బస్సులో హైదరాబాద్ తిరిగి వస్తోంది. విజయవాడ హైవేలో నకిరేకల్ దగ్గర బస్సు చీకట్లో చెట్టుకు గుద్దుకున్న దుర్ఘటనలో ప్రాణాలు పోయిన ముగ్గురిలో శారద ఒకతి.

నా ఇంటి దీపాన్ని ఆర్పేసిన భయంకర సంఘటన అది.

శారదలేని జీవితం వెన్నెలలేని ఆకాశంలాగయింది. 'ఏమంత వయసు మీరిపోయింది. మళ్ళీ పెళ్ళి చేసుకో'మని అమ్మ శతపోరింది. శారద స్థానంలో మరొకరిని ఊహించుకోవడం కూడా నా వల్లకాని పని. మరో ఆడపిల్ల బతుకు ఛిద్రం చేయదలుచుకోలేదు. అమ్మ ఆ దిగులుతోనే పోయినేడాది పోయింది. ఎంత వంటరి జీవితానికి అలవాటు పడుతున్నా ఇలాంటి స్పెషల్ అకేషన్సప్పుడు మాత్రం మనసు ముళ్ళపొదల్లో పొర్లించినట్లుంటుంది ఇప్పటికీ. ఏదో బాధకొద్దీ అప్పుడప్పుడూ ఇంత మందు కొట్టడమేగానీ అంతకుమించి ముందుకు పోవాలన్న పాడాలోచన నాకే నాడూ రాలేదు.

'అన్నీ చేసిపెట్టే అర్థాంగి ఇంట్లో ఉన్నా పరాయి రుచులకు పాకులాడే మన అవధానిలాంటి వాళ్లే దండిగా ఉన్న ఈ రోజుల్లో కూడా నువ్విలా ప్రవరాఖ్యుడికి మల్లే మడికట్టుకున్నావు చూడూ... అందుకు నీకు హ్యాట్సాఫ్‌రా ... సోదరా!' అన్నాడు ఈ మధ్య బార్‌లో వెంకటరమణ మందుకొట్టే మధ్యలో, అవధానిగాడు ఎగతాళికి దిగాడు.

'వీడసలు మగాడేనా అని నా డౌటురా రమణా! రుచి తెలీకగాని ఈ రుషి వేషం... సావిత్రి లాంటి ఓ దేవకి తగులుకుంటే చాలదూ... ఈ ముని ముచ్చు... విప్ర నారాయణుణ్ని మించి రెచ్చిపోవడానికి!' అంటూ పనిగట్టుకుని మరీ నన్ను రెచ్చగొట్టేసాడు.

మందు దెబ్బలో ఉన్నానేమో ఎన్నడూలేనిది రోషం ముంచుకొచ్చేసింది. పక్కనున్న వెధవలా మంటను మరింత ఎగదోసారు. చివరికి అవధానిగాడి వ్యూహంలో చిక్కుకుని

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



కౌముది - రచన కథల పోటీలో బహుమతి (`1500/-) పొందిన కథ

# శ్లాప్

**ఈ** ప్రపంచంలో ఎందరో మహానుభావులు.

వారిలో కొందరికి గుర్తింపు వస్తుంది. కొందరికి రాదు.

ఇంచుమించు ప్రతి మనిషికీ తానొక మహానుభావుడన్న భావన ఉంటుంది. ఆమేరకు తనకు గుర్తింపు రాలేదన్న అసంతృప్తి ఉంటుంది. గుర్తింపు కోసం తాపత్రయం ఉంటుంది. ఆ తాపత్రయం ఒకొక్కరిలో ఒకోవిధంగా బయటపడుతుంది. అయినవాళ్లు దాన్ని అర్థం చేసుకుంటే అదో తృప్తి. కానీ చాలామందికి కన్నతల్లి విషయంలోనే ఆ అవగాహన ఉండదు.

ఎవరి సంగతో ఎందుకు - నేనే ఉన్నాను!

ముప్పై ఏళ్లకు పైనాటి మాట....

కట్నం పది వేలు. పెళ్లిఖర్చులు మరో పన్నెండు వేలు. మా ఊళ్లో మా పెంకుటింటి మండువా ఇంట్లో నా మూడో చెల్లెలి పెళ్లి జయప్రదంగా జరిపించి - దాన్ని అత్తారింటికి సాగనంపాను.

బంధుమిత్రులు, గ్రామస్థులు నన్నూ నా భార్యనీ పొగడ్తలతో ముంచెత్తారు - బాధ్యతలు తీసుకున్నందుకూ, బాగా నిర్వహిస్తున్నందుకూ.

ఇంటికి పెద్దకొడుకుని. నా తర్వాత ఐదుగురు చెల్లెళ్లు. ఓ తమ్ముడు. ఇప్పుడే మూడో చెల్లి పెళ్లయింది. తీర్చాల్సిన అప్పు పన్నెండు వేలుందని లెక్క తేలింది. ఇంకా ఇద్దరు చెల్లెళ్ల పెళ్లిళ్లు చెయ్యాలి. తమ్ముణ్ణి చదివించాలి.

మనసులో బాధ్యతల బరువు లెక్క వేసుకుంటున్నాను.

అంతలో అమ్మ వచ్చింది.

"ఊరంతా నా అదృష్టమే అదృష్టమంటున్నారురా - పెళ్లి బాగా జరిపించావు" అంది అమ్మ.

అమ్మ నోటినుంచి చిన్న పొగడ్త వస్తే నా మనసు పొంగిపోతుంది. అమ్మంటే నాకు చాలా ఇష్టం.

"ఏంచేసినా నీ దీవెనల బలంతోనే అమ్మా!" అన్నాను ఉత్సాహంగా.

"అన్నీ బాగా జరిపించావు. మరి ఇంటిమీద శ్లాప్ ఎప్పుడు వేయిస్తావురా?" అంది అమ్మ.

శ్లాప్ అన్న మాట ఛెళ్లున తగిలింది నాకు.

అమ్మ ఉద్దేశ్యంలో శ్లాప్ అంటే శ్లాబ్. మా పాత పెంకుటింటి మండువా ఇంటిని - శ్లాబ్ వేయించి డాబా ఇంటిగా మార్చాలని తన కోరిక.

ఎలాగో తమాయించుకుని, "డబ్బు చూసుకోవాలి కదమ్మా!" అన్నాను.

"ఏం చేసినా నా దీవెనల బలంతోనే అన్నావుగా... మళ్లీ డబ్బు మాటెందుకు?" అంది అమ్మ.

అమ్మకి హాస్యస్ఫూర్తి ఉంది. సమయస్ఫూర్తి ఉంది. చిన్నప్పుడా స్ఫూర్తులు నన్నలరించేవి. కానీ ఇప్పుడన్న మాటలో హాస్యాన్ని వ్యంగ్యం కబళించేసింది. ఇంటిమీద శ్లాబ్ వేయించడానికి నా సమస్య డబ్బు కాదనీ, నేను తన కోరికను పట్టించుకోవడం లేదనీ అమ్మ అనుకుంటోందని నాకు తెలుసు.

"ఏదో మాటవరసకి అంటాం కానీ, దీవెనలు కూడు పెడతాయా, డబ్బులిస్తాయా?" అందామనుకున్నాను. కానీ ఆ విషయం అమ్మకి తెలియదా?

బాధగా అమ్మవైపు చూస్తే - ఆమె కళ్లలో శ్లాబ్‌పట్ల కోరిక ఒకటే కనబడింది.

'అమ్మ ఎంత మారిపోయింది?' అనుకున్నాను.

అమ్మంటే తప్పటడుగులు వేసే నా చేయి పట్టుకున్న వేలు. భయమేస్తే నా ముఖాన్ని దాచిన చీర చెరగు. ఆకలేస్తే నా నోటిని బువ్వతో నింపిన అమృతహస్తం.

అమ్మంటే నన్ను మైమరపించే కథ. నాకు మత్తెక్కించే జోలపాట.

అమ్మ నాకు అక్షరాలు దిద్దించిన తొలి గురువు. పద్యాలు,

ఎక్కాలు బట్టీ పట్టించిన శిక్షకురాలు. అమ్మ నా భవిష్యత్తుకి బంగారు బాట వేసిన శ్రామికశక్తి.

అమ్మ నాకు వరాలిచ్చే దేవత. తన జీవితాన్ని కుటుంబానికి అంకితం చేసిన నిస్వార్థ వనిత.

ఈ రోజున పన్నెండు వేల అప్పు, ఇంకా మిగిలిన గురుతర బాధ్యతలతో సతమతమౌతున్న నన్ను చూసి, 'వెర్రి నాయనా! ఈ బరువంతా ఎప్పటికి దిగుతుందిరా నీ నెత్తి మీంచి!' అని జాలి పడుతుందనుకున్నాను. ఆ ఒక్క మాట తనంటే, నిజంగానే నాకు సగం బరువు దిగిపోతుంది కూడా!

కానీ –

"అన్నీ బాగా జరిపించావు... మరి ఇంటిమీద శ్లాబ్ ఎప్పుడు వేయిస్తావురా?" అనడిగింది అమ్మ.

అడిగింది వేరెవరైనా ఐతే – అప్రయత్నంగా శ్లాబ్ చేసేవాణ్ణేమో ఆ పరిస్థితుల్లో – కానీ అడిగింది అమ్మ!

అమ్మ నాకు శత్రువు కాదు. దర్శనమాత్రాన నాలో అలౌకికానందాన్ని నింపే దేవతాస్వరూపం ఆమె.

తన మాట విని నేను శ్లాబ్ వేయించడం గురించి ఆలోచిస్తున్నానని అనుకుందో ఏమో, "నీ ఇబ్బందులు నాకూ తెలుసురా! శ్లాబ్ వేయించావంటే అద్దె పెంచుతాను. మొత్తం నెలకి వంద రూపాయలొస్తుంది. అది నీకే ఇచ్చేస్తానులే" అంది అమ్మ.

ఏడవాలో నవ్వాలో తెలియలేదు నాకు.

మాది పది గదుల పెద్ద ఇల్లు. శ్లాబ్ వేయించే ముందు ఇంట్లో కూడా కొన్ని మార్పులు చెయ్యాలి. అన్నింటికీ కలిపి లక్ష పైనే ఔతుంది. ఆ లక్షా పోస్టాఫీసులో వేస్తే నెలకి వెయ్యి రూపాయల వడ్డీ వస్తుంది. అమ్మ వంద రూపాయలు నాకు తాయిలం అనుకుంటోంది.

అమ్మ ముందు ఇలాంటి తర్కంవల్ల ప్రయోజనముండదని తెలుసు. ఐనా ఉక్రోషమో, చాదస్తమో – వివరాలు చెప్పబోయాను.

అమ్మ వినలేదు.

"ఈ ఇంట్లో నా మాటెప్పుడు సాగింది కనుక! అప్పు డాయన. ఇప్పుడు మీరు. ఒకళ్లకీ నా మాటంటే గడ్డిపోచ విలువ లేదు. కొన్ని జీవితాలంతే" అని కోపంగా అక్కణ్ణించి వెళ్లిపోయింది.

కోపం నాకూ రావాల్సిందే – అమ్మ గతం తెలియకపోతే!

అమ్మకి చదువుకోవాలని మనసు. తను చాలా తెలివైనది కూడా. ఎలాంటి విషయాన్నీ ఇట్టే అవగాహన చేసుకునేది. కానీ పెద్దలు ఆమెకి ఏడో ఏటే పెళ్లి చేసేశారు. ఆడుకునే ఆ వయసులో ఇష్టమున్నా లేకపోయినా పెద్ద ముత్తయిదువలా ఏటా పూజలు, నోములు, వ్రతాలు. పద్నాలుగోఏట అత్తింట అడుగు పెట్టింది. కోడలిగా ఇంటి బాధ్యతలు అంటుకున్నాయి. బాధ్యతలంటే చెప్పి చేయించడం కాదు – చెప్పింది చెయ్యడం! కొన్నేళ్లు అత్తమామలు చెప్పిందీ, ఆ తర్వాత మొగుడు చెప్పిందీ...

నాకు తెలిసి అమ్మ ఒక్కసారి కూడా షాపుకెళ్లి చీర కొనుక్కోలేదు. ఎవరో పెట్టినవో, కొనితెచ్చినవో తీసుకుని సరిపెట్టుకోవడమే! అందుకని పెద్దయ్యాక నేను తనకి ఆ సరదాలు తీర్చాలనుకున్నాను. కానీ నాకా అవకాశమేదీ? ఉద్యోగంలో చేరేసరికే నాకు పెళ్లీడు చెల్లెళ్లు, చదువీడు తమ్ముడు, చేతులెత్తేసిన నాన్న!

అప్పటికీ నా మనసు తెగ పీకుతుంటే, అమ్మని చీరల షాపుకి రమ్మని బలవంత పెట్టానొకసారి!

"ఈ వయసులో నాకు షాపింగేమిట్రా?... అంతగా నాకోసం ఏమైనా చెయ్యాలనుంటే మనింటిమీద శ్లాబ్ వేయించు" అంది అమ్మ.

అలా మొదలైంది ఈ శ్లాబ్ వ్యవహారం.

అప్పుడు నాకు కోపం రాలేదు. ఎలాగో అలా అమ్మ కోరిక తీర్చాలని మనస్ఫూర్తిగా అనుకున్నాను.

అమ్మకీ ఆ ఇంటికీ ఉన్న అనుబంధం నాకు బాగా తెలుసు.

ఏడేళ్ల పెళ్లికూతురిగా మొదటిసారి ఆ ఇంటిని చూసినప్పుడు – స్నేహితురాళ్లతో ఆడుకుందుకు బాగుంటుందని సంబరపడిందిట. పద్నాలుగేళ్ల వయసులో ఆ ఇంటికి కాపురానికి వచ్చినప్పుడు – ఎప్పటికీ ఆ ఇంట్లోనే ఉండిపోవాలనుకుందిట. ఆ సంకల్పబలమో ఏమో – మరో నాలుగేళ్లలో నాన్నకి ఆ ఊళ్లోనే టీచరు ఉద్యోగం వచ్చింది.

అప్పట్నించీ అమ్మకి ఆ ఇల్లే కాదు, ఆ ఊరు కూడా తన తనదయిందిట.

కొన్ని దశాబ్దాలక్రితం తాతగారు పొట్ట చేతపట్టుకుని

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## వసుంధర

# వచ్చే సంచికలో ప్రారంభం!

## సరికొత్త సీరియల్ నవల

# హలో... లక్షణా!

## రచన : వసుంధర

**చందాదారులు కండి!**

**కొంత సొమ్ము ఆదా చెయ్యండి!**

విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7

స్వదేశీ చందా వివరాలు :

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

విదేశీ చందా వివరాలు :

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

**చందా కూపను**

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..........................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

...................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

Sub. Code No.

Amount ` ........................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

283

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ....................................................................

బాపిస్టుల కోసం

బాపిస్టుల సహకారంతో

బాపిస్టు తయారించిన

బాపు

ఉత్తర రచన

# తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ 'రచన' తొమ్మిది సంచికలను "బాపు ఉత్తర రచన" స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

ఈ ప్రత్యేక రచనలలో...

- అభిమానులకు, ఆత్మీయులకు బాపు రాసిన నవరసభరితమైన ఉత్తరాలున్నాయి.
- ఇంతవరకు ఎక్కడా కనిపించని బాపు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు కనిపిస్తాయి.
- అలనాటి మన బాపుని రమణీయంగా స్మరింపచేసే కబుర్లూ ఉన్నాయి.

ఈ సెట్ మీ లైబ్రరీలో ఉంటే బాపురమణ కొంచంగా మీతో ఉన్నట్టే!

ఇవి బాపు ఇస్టుల సహకారంతో తయారైన విశిష్ట సంచికలు!

ఈ నవరత్నమాలిక మొత్తం వెరసి 1388 పుటలు.

ఈ తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక కావల్సిన వారు ` 550/- పంపితే రిజిష్టరు పోస్టులో పంపుతాం.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of "**RACHANA**" payable at "Hyderabad" and sent to : 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

ఆనాటి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథ • అనగనగా ఒక బొమ్మతో...




*అబల అయినా స్త్రీ సబల!*
*సర్వస్వమూ కోల్పోయినా మనుగడ సాగించగల గుండె దిటవు స్త్రీకి ఉన్నది.*
*అహం దెబ్బతిన్నప్పుడు, సంపూర్ణత్వానికి లోటు వాటిల్లినప్పుడు పురుషుడు మాత్రం మనలేడు!*

# 'ఋు స్మరణీయం'

**కా**లం సుమారుగా క్రీస్తు శకం 202–208 మధ్య. దక్షిణాది రాజ్యాలు ఆంధ్ర కళింగాలు, మరికొంచెం లోపలికి వెళ్లితే చోళ పాండ్య చేర రాజ్యాలు. ఒక రాజ్యాన్ని మరొక రాజ్యం ఆక్రమించుకోవాలన్న ఆశ అన్నిటికీ సమానమే! అది ఒకనాటిది కాదు. ఆనాటికీ ఉంది. ఆనాటి ఆంధ్రానికి రాజు యజ్ఞశ్రీ శాతకర్ణి తర్వాతవాడైన విజయ శాతకర్ణి. అప్పుడు బాగా ఉన్నతిలో ఉన్న మతం బౌద్ధం. దానిని బాగా పోషించి వేల వత్సరాలకైనా నిల్వగల ప్రతిపత్తి నిచ్చినది శాతకర్ణులు. ఆర్య నాగార్జునుని తర్వాత నాగార్జున కొండలో బౌద్ధమతం పెద్దగా సాగరశ్రీ ఉంటున్నాడు.

ఒక ఉదయం.

వేగుచుక్క ఆకసానికి సాగి వస్తున్నది. చీకున చిక్కి ఉన్న లోకాన్ని చూచి చుక్కతో పాటు తూరుపు దిక్కు కూడా చిరునవ్వు లొలక పోస్తున్నది. ఆ దరహాసంలో దంతరుచిలా ఉదయ కాంతిపుంజాలు ఉవ్వెత్తుగా ఎగబ్రాకుతున్నాయి.

లోకం వెల్లబారడానికి దిక్కులు సరంజామా నేర్పరచు తున్నాయి. చీకు వెళ్ళిపోవడానికి సామాను సర్దుకొంటున్నది.

సరిగ్గా ఆ సమయానికి చోళ రాజ్యం సరిహద్దు నుండి ఆంధ్ర పరగణాలోనికి మూడు సైంధవాలు ప్రవేశించాయి. ఆ మూడూ కొంత దవ్వు అలా వచ్చి ఇంక తెల్లవారుతున్నదని ఆగాయి. వాటిలో ఒకదాని నుంచి ఒక మూర్తి కిందికి దిగింది. ఆ మూర్తి తురగం దిగాక పరీక్షగా చూస్తే స్త్రీ. పోలికలు సరిగా తెలియడం లేదు. సైంధవాల మీదున్న యిద్దరూ దిగిన వ్యక్తితో, "జాగ్రత్త! ఎలాగో మల్లినాథుని ప్రాపు సంపాదించి విషప్రయోగం చెయ్యాలి. ఏనాటి వార్త లానాడు వేగుల కందించు. వెళ్ళు. సక్రమంగా అవకాశం వినియోగించుకో" అని, ఆ మూడవ గుర్రాన్ని కూడా అదిలించుకొని వచ్చిన బాటనే తిరిగి వెళ్ళి పోయారు.

లోకం తెల్లని కాంతి పుంజాలు పోసుకొని వెల్లబారుతున్నది. ఆ వెల్లబారే లోకానికి వస్తున్నాను అన్నట్టుగా అహస్కరుచి సహస్ర కిరణాలు సరసర ప్రాకిపోతున్నాయి. ఆ కిరణాలలోనే కొన్ని కాలిబాటన వస్తున్న ఆమె మీద పడుతున్నాయి. ఆ పడ్డ కిరణాలు ఓడిపోయినట్టుగా తిరుగు ముఖం పట్టాయి, ఆ శరీర కాంతికి. ఆమెకు సుమారు ఇరవై ఏళ్ళు ఉండవచ్చు. ఆమె అవయవాల పొందిక చూచి ఉన్నట్లయితే ఆంధ్రశిల్పం అమరావతిలో మరో తీరుగా వచ్చి ఉండేది; గ్రీకు గాంధార శిల్పాలకే వన్నెదెచ్చి ఉండేది.

ఆమె సాధారణ వస్త్రాలు ధరించి ఉంది. ఆమె ఆ దుస్తులకు కూడా అందం, పొందిక, హుందా, విలువను అందించింది. సూర్యుడు అకసానా, ఆమె భూమి మీదా నడుస్తున్నారు.

ఆమె నగరు మధ్యకు చేరింది. భాస్కరుడు నడినెత్తికి చేరాడు. ఆకసాన సూర్యుని ఎవ్వరూ చూడలేక ఆమె మీదికి దృష్టులు కేంద్రీకరించారు. ఆమె వారి నెవ్వరినీ లెక్కచేయలేదు. ఆమె మోము ఎండకు బాగా కందిపోయింది. ఆమె దుకూలాలు చెమ్మను పీల్చి తడిసి ఇంక పీల్చలేకపోతున్నాయి. ఆమె సింహపురి కోట ద్వారం సమీపించింది.

కావలివారు కంగారు పడ్డారు. ఆమె ఎవరో? ఎవరి కోసమో? వారికి తెలియదు. ఆమెను ఆపడమా, మానడమా? అన్న సంశయం కలిగింది. ఆమె ఈ పట్టణ వాస్తవ్యురాలు కాదు. కోటలోని మనిషి కాదు – అనుకొన్నారు, అందాన్ని కన్నుల త్రాగుతూ. కానీ వారి చేతుల ఈటెలు మామూలు కార్యక్రమాన్ని జరిపాయి. కొన్ని క్షణాలయ్యాక, "ఎవరు నీవు? ఎవరి కోసం?" అని ప్రశ్నించారు.

ఆమె రెండు ఈటెలూ తిక్కిడిగా ఏర్పడగానే పై చెరుగుతో నుదురు తుడుచుకొని ఒకసారి గాలి బాగా పీల్చి వదిలి, "నాది ధాన్యకటకం. నేను దివాణంలోనికి వెళ్ళాలి" అన్నది.

"అనుమతి పత్రం?" అన్నాడొకడు.

రెండవవాడు, "ధాన్యకటకమైతే, పల్లకీ ఏదీ? దాసదాసీలేరీ? నీ వెవరి తాలూకు?" అని అడిగాడు.

"దారిలో దొంగలు దోచుకున్నారు. బోయీలూ, మిగిలిన వారూ ఎటో పారిపోయారు. నేను మాత్రం యిటు వచ్చాను. పత్రాలూ, నగలూ అన్నీ వారివాత బడ్డాయి"

"అరే! చాలా కొత్తగా ఉందే! తెలుగు నాట దొంగలు కొట్టడమా? ఆఁ... అవన్నీ ఎందుకులే? నేను లోనికి వెళ్ళివచ్చే వరకూ ఉండు!" అని ఒక భటుడు కోటలోనికి వెళ్ళాడు.

ఒకడామెవంక చూస్తూ ఆలోచిస్తున్నాడు.

'ఈమె వాలకం చూస్తే ఏ రాణివాసం స్త్రీలానో ఉన్నది. ఆపినందుకు, ఆ తర్వాత నా....'

అతడాలోచిస్తుండగానే కోట ద్వారం ముందు ఎందరో మూగారు. అందరూ ఆమెను చూడడం... 'ఎంత అందగత్తె! ఎవరో, ఎందుకు వచ్చిందో!' – ఎవరికి ఇష్టం వచ్చిన నిర్ణయం వారు చేసుకొని, ఎలాగైనా ఆడకూతురును, అందులోనూ ఆమెను కోట గుమ్మం దగ్గర నిలవెయ్యడం తప్పు అన్న నిర్ణయానికి వచ్చేశారు.

అంతలో లోనికి వెళ్ళిన రాజభటుడు తిరిగి వచ్చి ఆమెను వెంటబెట్టుకొని వెళ్ళాడు.

అతడామెను సరాసరి మల్లినాథుని సమక్షానికి చేర్చాడు.

మల్లినాథుడు సింహపురి సేనాపతి. సరిహద్దు రక్షక పదవిలో ఉన్నాడు. మంచి రూపసి. అతని కండలు తిరిగిన శరీరం కాంతివంతంగా ఉంటుంది. పొడగిరి. అతని ముంజేతులు కండరాలు తిరిగి, ఆ కండరాల మీద నరాలు మెలిదిరిగి, చేవ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

శంకూ Bapu

# కార్టూనుల సొగసు చూడ తరమా!

బాపు రమణగారలు 'మిస్టర్ పెళ్లాం' సినిమాలో ఓ వేషం కోసం చూస్తున్నప్పుడు విలక్షణంగా మాట్లాడే తమ అభిమాని గుర్తొచ్చి, పరిశీలించి, పరీక్షించి ఎంపిక చేసుకున్నారట.

ఆ వేషగాడే ఎ.వి.ఎస్.!

ఆ సినిమాలో అతని ఊతపదం 'తుత్తి' తెలుగువారిని ఎంతగా కట్టిపడేసిందో అందరికీ తెలిసిందే!

అదే సినిమాలో ధర్మవరపు సుబ్రహ్మణ్యం ఊతపదం 'వాటె మెమొరీ' కూడా జనాన్ని అంతగానూ అలరించింది.

ఆ సినిమా ప్రమోషన్ కోసం బాపుగారు ఈ రెండు ఊతపదాల్నీ ఉపయోగిస్తూ కొన్ని కార్టూన్లు గీసిచ్చారు.

'వాటిలో కొన్నింటిని ప్రచురణకు ఉపయోగించగా మరో డజను అలా ఉండిపోయేయి' అంటూ శంకుగారు ఆ డజను కార్టూన్లను అందజేశారు. ప్రచురణ అయిన ఒక కార్టూను + ప్రచురింపబడని డజను కార్టూన్లను ఇక్కడ అందిస్తున్నాము.

ఆ కార్టూన్ల సొగసు సొగసే!

అలా ఆ ద్వయం పరిచయం చేసిన ఎవిఎస్ ఆ తర్వాత చలనచిత్ర రంగంలో ఎలాంటి ముద్ర వేశాడన్నది చరిత్ర!

ఆ ఎవిఎస్ అనబడే ఎ.వి. సుబ్రహ్మణ్యం, పూర్వాశ్రమంలో 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక సంపాదక విభాగంలో పనిచేసేవారు. ఆ రోజుల్లో ఆయన 'షాక్' అనే చిన్న కథను పంపగా 'రచన'(ఫిబ్రవరి, 1993)లో ప్రచురించడం జరిగింది. మరోసారి రచనాభిమానుల కోసం దాన్ని ప్రక్క పేజీలో ప్రచురిస్తున్నాం.

కాలక్రమంలో హాస్యనటుడిగా గొప్ప ప్రాచుర్యం పొందినా రచయితగా అతనిలోని 'సోషల్ ఎవేర్‌నెస్' ఈ కథలో, అసహనం రూపంలో సుస్పష్టమౌతుంది. దానికి తగ్గ బొమ్మ వేసింది 'చంద్ర'.

రామినేని ఫౌండేషన్ వారు తొలిసారిగా పురస్కారాలు ఇవ్వ సంకల్పించినప్పుడు అతను దాని కోఆర్డినేటర్‌గా సేవలందించాడు. ఆ సందర్భంగా అతనితో కలిసి పనిచేయాల్సి వచ్చింది. పురస్కార ప్రదానోత్సవ సభలో కలిసినప్పుడు 'రచన'లో ప్రచురితమైన తన ఏకైక కథ గురించి గొప్పపోతూ ప్రస్తావించారు ఎవిఎస్.

– సంపాదకుడు



# అలనాటి బాపు బొమ్మలతో
# ఆనాటి ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక కథలు


నేను రచన చందా ఎప్పుడో పంపాల్సింది. కాని పంపలేదు. మీరు ఇన్ని నెలలు, సకాలంలో, చందా పంపకున్నా దయతో రచన పంపడం ఆపనందుకు వందల వేల కృతజ్ఞతలు.

బహుశః రమారమిగా మరో పుస్తకం అయిపోయినందుకు. ఇలాంటి మరింకా సంపద వస్తుందని ఆశిస్తున్నాను.

బొమ్మలయితే పత్రికలు కాకే ఆకర్షణ ఉండేది కాదు. చిన్నప్పుడు చూసిన ఆ బొమ్మలు ఇప్పుడు చూస్తుంటే... అదే బొమ్మలు బాపు బొమ్మలు - చిన్న కథలు చేరాలా - కథలు చదివితే ఇంకెంత బాగుంటుందో అని నాకెప్పుడూ అనిపిస్తూ ఉంటుంది. అందుకే మీరు - బాపు బొమ్మలున్న ఆ కథలు ప్రభ, పత్రిక, జ్యోతి etc. వారపత్రికల్లో బాపుగారు గీసిన బొమ్మలతో పాటు ఆ కథలు వేస్తే ఎంత బాగుంటుందో.

నేను అలా కోరుకుంటున్నాను. ఏదైనా అలా చేస్తే సంతోషం.

చందా పంపిస్తున్నాను. పత్రిక పంపిస్తూ ఉండండి.

దేవదాస్

(బెంగుళూరు)



మీకు లాగానే కొందరు రచనాభిమానులు సకాలంలో చందా కాలపరిమితిని పొడిగించుకోవడంలో అశ్రద్ధ చేస్తున్నారు – ప్రత్యేకించి ఇదమిద్ధమైన కారణమేదీ లేకుండానే! అలాంటి వారి కోసం గత 18 నెలలుగా ప్రతీ నెలా గతి తప్పకుండా వారికి ఉత్తరాలు రాస్తూనే ఉన్నాను. 'రచన' చందాదారులు ఆలస్యమైనా బకాయిలతో సహా చందా పంపుతుంటారన్నది వేరే సంగతి!

'రచన'కు ప్రాణవాయువు చందాదారుల సహకారమని చెప్పడం చర్విత చరణమే!

మీ కోరిక సహేతుకమే! నాలాంటి బాపు అభిమానులకూ ఆ కోరిక ఉంది. ఆ బృహత్ ప్రయత్నానికి 2011లోనే అంకురార్పణ జరిగింది. తొలి ప్రయత్నంగా 'ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక'లోని దాదాపు 150 పైచిలుకు కథలతో బృహత్ సంకలనం తీసుకురావాలన్న ప్రయత్నం 80% పూర్తయినా, అప్పుడు నా కెదురైన కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల, ఆలస్యం అనివార్యమైంది.

2012, మార్చిలో బాపుగారు ఆ సంకలనం కోసం రెండు ముఖచిత్రాలు కూడా వేసిచ్చారు. రాబోయే ఐదారు నెలల కాలంతో ఆ సంకలనం రెండు భాగాలుగా వెలువరించగలనన్న ఆశాభావంతో ఉన్నాను.

సాయి

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020